రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు జిల్లా జట్ల ఎంపిక

ఆరిలోవ: రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల కోసం జిల్లా నుంచి అండర్–14, అండర్–17 జట్ల ఎంపిక శనివారం జరిగింది. జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రేమకుమార్ ఆదేశాల మేరకు శ్రీకృష్ణాపురంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం ప్రాంగణంలో గురుకులాల సమన్వయాధికారి ఎన్. రామకృష్ణ పర్యవేక్షణలో ఈ పోటీలు నిర్వహించారు. జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన 200 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. వీరిలో అండర్–14 విభాగానికి 16 మంది, అండర్–17 విభాగానికి 16 మందిని జిల్లా జట్లకు ఎంపిక చేశారు. శ్రీకృష్ణాపురం గురుకులం నుంచి అండర్–14 జట్టుకు ఐదుగురు, అండర్–17 జట్టుకు ఇద్దరు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ సత్యవతి తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 10, 11, 12 తేదీల్లో జరగనున్నట్లు పేర్కొన్నారు. పలు పాఠశాలలకు చెందిన పీడీలు విద్యాసాగర్, వివేకానంద, నారాయణ, ప్రవల్లిక, రవి, తబిత, సరిత న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

నేర దర్యాప్తులో ఆధారాల సేకరణకు ప్రాధాన్యం

విశాఖ మొదటి అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి వెంకటరమణ



అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు జడ్జి వెంకటరమణకు జ్ఞాపిక అందజేస్తున్న వీసీ ఆచార్య సూర్యప్రకాశరావు

సబ్బవరం: నేర దర్యాప్తులో ఆధారాల సేకరణ, పరిరక్షణ, ఫోరెన్సిక్ విశ్లేషణకు అత్యంత ప్రాధాన్యం ఉందని విశాఖపట్నం మొదటి అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి ఎం.వెంకటరమణ తెలిపారు. దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం(డీఎస్ఎన్ఎల్‌యూ) లీగల్ ఇంక్యుబేషన్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వార్షిక 'క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేషన్–7.0'పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన అనుకరణ నేర దృశ్యాన్ని ఆవిష్కరించి పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్యాప్తు అధికారులు కేసులను శ్రద్ధగా విచారించినప్పటికీ సాక్ష్యాలను సక్రమంగా సేకరించి భద్రపరచడంలో జరిగే లోపాలు కేసుల ఫలితాలపై ప్రభావం చూపుతున్నాయని చెప్పారు.

నేర నిర్ధారణకు సమగ్ర దర్యాప్తు : డీఎస్ఎన్ఎల్‌యూ వైస్ చాన్సలర్ ఆచార్య డి.సూర్యప్రకాశరావు మాట్లాడుతూ డీఎస్ఎన్ఎల్‌యూ వైస్ ఛాన్సలర్ ఆచార్య డి. సూర్యప్రకాశరావు మాట్లాడుతూ కోర్టులో నేర నిర్ధారణకు సమగ్ర దర్యాప్తు కీలకమని తెలిపారు. విశ్రాంత జిల్లా జడ్జి, వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక చైర్మన్ బి.సత్యనారాయణ మాట్లాడుతూ క్రిమినల్ న్యాయశాస్త్రంలో కచ్చితత్వం అత్యంత అవసరమన్నారు. దర్యాప్తులోని ప్రతి అంశాన్ని నిరూపించాల్సి ఉంటుందన్నారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 20 ప్రముఖ విద్యా సంస్థల నుంచి 80 జట్లకు చెందిన 240 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. నేర దృశ్య నిర్వహణ, ఫోరెన్సిక్ విశ్లేషణ, క్రిమినల్ చట్టంలోని విధానపరమైన అంశాలపై విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించనున్నారు. డీఎస్ఎన్ఎల్‌యూ రిజిస్ట్రార్ ఇన్‌చార్జి డాక్టర్ విశ్వచంద్రనాథ్, లీగల్ ఇంక్యుబేషన్ సెంటర్ ఫ్యాకల్టీ కో–ఆర్డినేటర్ ప్రొఫెసర్ సీపీ నందిని, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఎన్నికల వ్యయంపై పకడ్బందీ ఆడిట్

- ఎన్నికల విధుల్లో అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి



మాట్లాడుతున్న అదనపు కమిషనర్ రమణమూర్తి

డాబాగార్డెన్స్: జీవీఎంసీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని నిబంధనల మేరకు పకడ్బందీగా నమోదు చేసి, ఆడిట్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డీవీ రమణమూర్తి అధికారులను ఆదేశించారు. నామినేషన్ దాఖలు చేసిన నాటి నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అభ్యర్థుల ఖర్చులను నిర్ణీత విధానంలో నమోదు చేయాలని సూచించారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో శనివారం ఎన్నికల వ్యయ పర్యవేక్షణపై ఆడిట్ అధికారులకు ప్రత్యేక శిక్షణ, సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ అభ్యర్థుల డిపాజిట్, వ్యయ పరిమితి, ప్రచార వాహనాలు, బ్యానర్లు, జెండాలు, ప్రచార సామగ్రి, జన సమీకరణ, భోజన ఏర్పాట్లకు సంబంధించిన ఖర్చులను నిబంధనల ప్రకారం నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో అధికారులు రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు అనుకూలంగా వ్యవహరించకుండా తటస్థంగా, నిష్పక్షపాతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ అనంతరం పరిమిత సమయం మాత్రమే ఉండే అవకాశం ఉన్నందున అధికారులు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి ఎన్నికల వ్యయ నమోదు, రిజిస్టర్ల నిర్వహణ, పరిశీలన, ఆడిట్ విధానాలపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో మేయర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దయానిధి, డీపీఓ నాగార్జున, స్టేట్ ఆడిట్, ట్రెజరీ, కోఆపరేటివ్ శాఖల అధికారులు, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

నెబ్రాస్కా టీఎస్ఎన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

మహారాణిపేట: అమెరికాలోని నెబ్రాస్కా రాష్ట్ర తెలుగు సమాజానికి ప్రతినిధిగా నిలిచిన తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా(టీఎస్ఎన్) 2026–2027 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం శనివారం ఘనంగా జరిగింది. ఒమాహా నగరంలోని హిందూ టెంపుల్ సోషల్ హాల్‌లో జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ప్రకటించి బాధ్యతలు అప్పగించారు. కార్యక్రమాన్ని జనరల్ సెక్రటరీ అలగన్ కంచర్ల సమర్థంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబ దివ్వెల అధ్యక్షుడిగా, తాతారావు కోసూరి ఉపాధ్యక్షుడిగా, రమేష్ రాయపాటి కార్యదర్శిగా, యుగంధర్ పంగా కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. కల్చరల్ కార్యదర్శిగా వినీల నాయుడు, సంయుక్త కార్యదర్శులుగా వీరేంద్రనాద్ ముప్పవరపు, బాల కామిరెడ్డి, సంయుక్త కల్చరల్ కార్యదర్శిగా నాగ స్వప్న అడగిరి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ధన గొట్టిపాటి, అవినాష్ మదూరి, క్రాంతి సుధ, శ్రీదేవి కొరగంజి (లింకన్), నరేష్‌కుమార్ తోడుకూరి, శంకర్ తలం, దత్తా రాజేష్ గుంటూరు ఎంపికయ్యారు. బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా అనూప్ మానిక్య, అనిల్ పోతినేని, రమ్య రవిపాటి, లక్ష్మీ మాధురి చిన్ని, చైతన్య రవిపాటి నియమితులయ్యారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ స్క్వాడ్, స్కాలర్‌షిప్ కమిటీ, యూత్ కమిటీలో పలువురు సభ్యులుగా ఎన్నికయ్యారు.

సురక్షిత ప్రయాణానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలి

గోపాలపట్నం: సురక్షిత ప్రయాణానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని బస్సు డ్రైవర్లకు ఉప రవాణా కమిషనర్ ఆర్.సీహెచ్. శ్రీనివాసరావు సూచించారు. ఈ మేరకు రవాణా శాఖ కార్యాలయంలో కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సుల డ్రైవర్లు, యజమానులు, ఆపరేటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రహదారి ప్రమాదాల నివారణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని కోరారు. ప్రయాణికులు ప్రయాణించే వాహనాల్లో అనధికారికంగా ట్యాగేజీని రవాణా చేయరాదని తెలిపారు. నిర్ణీత వేగ పరిమితుల్లోనే వాహనాలు నడపాలని, అతివేగం ప్రమాదాలకు కారణమవుతుందని హెచ్చరించారు. బస్సుల్లో అత్యవసర ద్వారాలు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఫైర్ డిటెక్షన్, అలారం వంటి భద్రతా సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని, అవి పనిచేస్తున్నాయో లేదో ప్రతిరోజూ పరిశీలించాలని సూచించారు. రహదారి భద్రత విషయంలో అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆర్టీవో, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, డ్రైవర్లు, బస్సు యజమానులు, ఆపరేటర్లు పాల్గొన్నారు.

పిల్లల సమగ్ర వికాసానికి పోషకాహారం కీలకం

మహారాణిపేట: పిల్లల శారీరక, మానసిక వికాసానికి పోషక విలువలతో కూడిన సమతుల్య ఆహారం అందించడం చాలా అవసరమని ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు తెలిపారు. 9వ రాష్ట్రీయ పోషణ మాసం–2026లో భాగంగా 'మన అంగన్‌వాడీ–మన బాధ్యత'అనే ఇతివృత్తంతో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లల పోషణ, ఆరోగ్యం, ప్రారంభ బాల్య వికాసంలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. జేసీ విద్యాధరి మాట్లాడుతూ తల్లి, శిశువు ఆరోగ్యం పరస్పరం అనుసంధానమై ఉన్నందున గర్భధారణ దశ నుంచే పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల పోషకాహార పదార్థాలతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఉపయోగకరమైన వంటకాలను ప్రదర్శించడంతో పాటు వంటల పోటీలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు తమ వంటకాలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పోషణ మాసం–2026 పోస్టర్‌ను ఎమ్మెల్యే, జేసీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకురాలు కె.పద్మలత, జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారత అధికారి సిహెచ్.సంతోషికుమారి, జెడ్పీ సీఈవో పి.నారాయణమూర్తి, విశాఖ ఆర్డీవో దిలీప్ చక్రవర్తి, డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి, డీపీవో శ్రీనివాసరావు, విద్యాశాఖ అధికారులు, శిశు అభివృద్ధి పథకం అధికారులు, పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు అంధుల మహిళా క్రికెట్ జట్టుకు సన్మానం

డాబాగార్డెన్స్: అంధుల మహిళా క్రికెట్ ప్రపంచకప్–2025 విజేతలైన 16 మంది క్రీడాకారిణులకు ఆదివారం విశాఖ, మంగళపాలెంలో ఘన సన్మానం నిర్వహించనున్నట్టు శ్రీగురుదేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీష్‌బాబు తెలిపారు. శనివారం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎనిమిది రాష్ట్రాలకు చెందిన ప్రపంచకప్ విజేతలు తొలిసారిగా పూర్తి జట్టుతో విశాఖకు వస్తున్నారని చెప్పారు. మంగళపాలెంలోని గురుదేవ చారిటబుల్ ట్రస్ట్‌ను క్రీడాకారిణులు సందర్శించనున్నారని, షిప్‌యార్డ్ సహకారంతో ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున, ఏపీ బ్లైండ్ క్రికెట్ అసోసియేషన్‌కు రూ.2 లక్షల చెక్కు అందజేయనున్నట్టు తెలిపారు. మొత్తం రూ.10 లక్షల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. అనంతరం ఆదివారం సాయంత్రం క్షత్రియ సేవా సమితి హాల్లో విశాఖ ప్రజల సమక్షంలో ప్రపంచకప్ విజేతలకు సన్మానం నిర్వహించనున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో అర్జున అవార్డు గ్రహీత అజయ్‌రెడ్డి, ఏపీ బ్లైండ్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి పి.రవీంద్రబాబు పాల్గొంటారు.

కొనసాగుతున్న ఉక్కు విలీన దీక్ష

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ సమస్యల పరిష్కారం కోరుతూ ఉక్కు అధికారుల సంఘం (సీ) ఆధ్వర్యంలో చేపట్టిన 100 గంటల ఉక్కు విలీన దీక్ష రెండో రోజు శనివారం కొనసాగింది. సెయిల్, నగర్‌నార్, విశాఖ స్టీల్‌ప్లాంట్, మెకాన్‌లతో మెగా ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, బ్యాటరీ–6 నిర్మాణం, ఐరన్ ఓర్‌పై టన్నుకు రూ.3 వేల సబ్సిడీ తదితర డిమాండ్లతో దీక్ష చేపట్టారు. పెండింగ్ జీతాలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని, గ్రాట్యుటీ రూ.25 లక్షలకు పెంచాలని కోరుతూ సీ ప్రధానకార్యదర్శి కె.వి.డి. ప్రసాద్ దీక్షలో కూర్చున్నారు. సెఫీ చైర్మన్ నరేంద్ర కుమార్ బంచోరా, ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్ సింగ్, అగనంపూడి సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు, ఏఐటీయూసీ కార్యవర్గ సభ్యులు డి.దేముడు, ఎల్లేటి శ్రీనివాసరావు, మహాలక్ష్మి నాయుడు దీక్షా స్థలానికి వచ్చి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో బోసుబాబు, గజేంద్రరావు, రాజు, రఫీ, రెడ్డి, రవికుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

సివిల్స్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

ఎంవీపీకాలనీ: సివిల్స్‌కు సిద్ధమవుతున్న అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రిలిమ్స్, మెయిన్స్‌కు ఉచిత శిక్షణ అందించనుంది. ఈ మేరకు ఎంవీపీ కాలనీలోని సర్దార్ గౌతు లచ్చన్న బీసీ స్టడీ సర్కిల్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ వివరాలను డైరెక్టర్ రాజేశ్వరి శనివారం తెలిపారు. ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అభ్యర్థుల తల్లిదండ్రుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.లక్షకు మించకూడదన్నారు. అర్హులు ఈ నెల 22వ తేదీ లోపు ఎంవీపీ కాలనీలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

పలు ప్రత్యేక రైళ్లు

తాటిచెట్లపాలెం: పండగల వేళ ప్రయాణికుల రద్దీని దృష్ట్యా హతియా–ఎస్ఎంవీటీ బెంగళూరు–హతియా మధ్య వారాంతపు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు సౌత్ కోస్ట్ రైల్వే అధికారులు తెలిపారు. హతియా–ఎస్ఎంవీటీ బెంగళూరు (08637) వీక్లీ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 14 నుంచి నవంబర్ 11 వరకు ప్రతి బుధవారం ఉదయం 9 గంటలకు హతియాలో బయలుదేరి గురువారం రాత్రి 8.45 గంటలకు బెంగళూరు చేరుతుంది. దువ్వాడలో గురువారం తెల్లవారుజామున 1.28 గంటలకు చేరి 1.30 గంటలకు బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఎస్ఎంవీటీ బెంగళూరు–హతియా (08638) ప్రతి గురువారం రాత్రి 12.30 గంటలకు బయలుదేరి శుక్రవారం రాత్రి 7.38 గంటలకు దువ్వాడ చేరుతుంది. అక్కడి నుంచి 7.40 గంటలకు బయలుదేరి శనివారం మధ్యాహ్నం 12.30 గంటలకు హతియా చేరుతుంది. ఈ రైలు అక్టోబర్ 16 నుంచి నవంబర్ 13 వరకు నడుస్తుంది.

'చకోర' సందడి

ఏయూక్యాంపస్: బీచ్‌రోడ్డులో శనివారం 'చకోర' సినిమా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు. ప్రముఖ దర్శకుడు శివ నిర్వాణ హాజరై చిత్ర బృందాన్ని అభినందించారు. మంచి కథాంశాలతో రూపొందించే చిత్రాలను ప్రేక్షకులు ఆదరిస్తారని అన్నారు. శ్రవణ్, శ్రీవల్లి మల్లైకా, అనూష లోహర్ నటిస్తున్న ఈ చిత్రానికి మంగా శ్రీనివాస్ దర్శకత్వం వహించగా, డాక్టర్ చింతాడ హేమారావు నిర్మించారు. కార్యక్రమంలో బొక్కా వెంకటరావు, పేదాడ రమణికుమారి పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్‌డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం–03
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 91609 49910, వాహనముల తనిఖీ కొరకు : 94918 11854

ఇ–వేలం ద్వారా వాహనముల అమ్మకం (హైపోథికేషన్)
ఋణగ్రహీత పేరు : మెస్సర్స్ విజయ లాజిస్టిక్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీమతి జనుమల విజయ సుందరి, ఎస్ఎఫ్–ఎ 181, ...

క్ర.సం	వాహనము నెం.	కంపెనీ / ఫ్యూయల్ / మోడల్	ఛాసిస్ / కి.మీ.	రిజర్వు ధర	ధరావత్తు
1	AP 39 VC 1248	MAHINDRA FURIO 17 D BS6 49 D HW2 / DIESEL / 2023	C1GLDNBRWN / 23,580.8 KM	Rs.14,85,000/-	Rs.1,48,500/-

ఇ–వేలం తేది మరియు సమయం: 22-10-2026, ఉ. 11.00 గంటల నుండి సా.04–00 గంటల వరకు
... www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices ... M/s. PSB Alliance & M/s. Baanknet ... https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com ... Mail ID : support.baanknet@psballiance.com ...
తేది : 28-09-2026, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, SBI, SARB, విశాఖపట్నం

పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) — అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్
స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన
బ్రాంచ్ పేరు : LIC బిల్డింగ్ విశాఖపట్నం – (046200)
ఇ–వేలం తేదీ & సమయం: 21.10.2026, ఉ. 11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 21.10.2026, మ. 3.00 గం.ల వరకు
... రిజర్వు ధర : రూ. 1171.00 లక్షలు | ధరావత్తు : రూ. 117.10 లక్షలు | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 1.00 లక్ష ...
SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన నోటీసుగా భావించవలెను
తేది: 01-10-2026, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ నిరంజన్ దాస (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.8895144004, ఇ–మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, బిడ్ కొరకు : 89858 67892
ఇ–వేలం అమ్మకం ప్రకటన
... రిజర్వు ధర : రూ.1,38,00,000/- | ధరావత్తు : రూ.13,80,000/- | బిడ్ పెంపుదల : రూ.25,000/-
ఇ–వేలం తేదీ : 22-10-2026 | సమయం : ఉ. 11.00 గంటల నుండి సా. 04.00 గంటల వరకు
... www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices ... https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com ...
తేది:29-09-2026, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Education
■ Study MBBS # Low Fee # Srilanka, Belarus, Central America, WHO. MNC. approved Ph : 93473 92111, 93926 06969 [V- 16022]

ఉచిత కంప్యూటర్ శిక్షణ
■ అనుదీప్ ఫౌండేషన్ గోపాలపట్నం : కంప్యూటర్ శిక్షణతో పాటు, సాఫ్ట్ స్కిల్స్, AI టూల్స్‌లో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. ఫోన్ : 62920 27843, 90835 49323 [V- 807644]

Real Estate
FLAT FOR SALE
■ 3BHK 1550 Sq. Ft. with 100 Sq. Ft. Car Parking at a prime location on Midhilapuri Road, Madhurawada. No Brokers. Ph : 97049 28886 [V- 16023]
■ 1 BHK, 500 Sqt. Flat for sale, 28 Lakhs. at Jaggarao Bridge, Akkayyapalem Main Road. Contact : 98492 08443 [V- 807540]
■ Deluxe Flats for Sale. 1100 Sft. East & West Facing, Road No. 4B, Venkateswara Colony, Sheelanagar. Ph : 99660 50159, 89776 50677 [V- 15643]
■ 1100 sft, East Facing Car Parking, Cup boards PM Palam Car Shed. Amruta Arcades Contact : 9966779784. [C-1341396]

HOUSE FOR SALE
■ 5 BHK Villa for Sale, 350 Sq.Yds, G+2, West Facing @ Balayya Sastry Layout. Rs. 6.20 Cr. Ph : 95421 56666, 98660 71011 [V- 8410]

PLOT FOR SALE
■ 1944 Sq.Yds. South Facing Site for Sale @ Sy. No. 69, Tallavalasa Village, Bheemili (M), Anandapuram, VSP. Contact. : 90003 62044 [V- 3218]
■ పినగాడి జంక్షన్ దగ్గరలో పెందుర్తి, విశాఖపట్నం జనచైతన్య లే అవుట్‌లో 200 చ౹౹గ౹౹ సౌత్ ఫేసింగ్ (30x60) Plot అమ్మకం. ఫోన్ : 99895 91877, 94934 31577 [V- 807645]

TO-LET
■ 2 B/R 10 Flats Tolet Residential / Coaching Centre / Office / Hostel at Bhimili, Anandavanam Road Point. Cont : 95157 25367, 94930 26234 [V- 13116]

Services
BUSINESS OFFER
■ Lease space for Monthly Rentals Bakery. Sweet Shop, Tiffins, Juice Shop, Panipuri & Chat Countar. Multicuisine Restaurent. Ph : 63018 37926, 98480 53777 [V- 16030]
■ Govt. ఉద్యోగస్తులకు, బిజినెస్ పీపుల్స్‌కు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షల లోపు ప్రైవేట్ ఫైనాన్స్ చేయబడును. సంప్ర౹౹ 73862 01191 [V- 16014]

CHANGE OF NAME
■ P H గోవిందు S/o హేమరామయ్య నివాసం F.No. 207, B3, హైదరాబాద్ ... [HA-09448]

GOLD LOANS
■ లోకల్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ ... సంప్ర : 98484 88068/ 77992 23300 [V- 16008]

CORRECTION OF MOTHER'S NAME
నేను శ్రీమతి పోతల పైడితల్లి (భర్త : పోతల మూర్తి) నివాసం : డోర్.నెం. 36-94-305/20, ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర, కంచరపాలెం, విశాఖపట్నం – 530008 (ఆంధ్రప్రదేశ్), ప్రజలకు తెలియజేయునది ఏమనగా – నా కుమారుని జనన నమోదు పత్రాలలో నా పేరు పొరపాటున పోతల అన్నపూర్ణ అని నమోదైంది. కానీ నా ఆధార్ (నెం. : 5288 8288 8525) మరియు ఇతర ధృవీకరణ పత్రాల ప్రకారం నా అసలైన మరియు సరైన పేరు పోతల పైడితల్లి. ఈ రెండు పేర్లు ఒకే వ్యక్తికి అంటే పోతల పైడితల్లి కి చెందినవి.

Wanted
■ ఇంట్లో వంట తప్ప అన్ని పనులు చేయుటకు సీతమ్మధార దగ్గరలో ఉన్న 30 సం౹౹లోపు మాత్రమే పనిమనిషి కావలెను. టైమింగ్స్ : ఉ౹౹ 10:00 – సా౹౹ 6.00. ఫోన్ : 89775 74803 [V- 15654]
■ Wanted Female Office Staff, 30 Yrs. Below, knowledge in office work & Communication Skills. Cont : 70329 92849, 93939 23672 [V- 8284]
■ Wanted Telecallers (F) No Target, Fixed Salary + Commission & Agents (M/F) Req. For Comm Base Worked at Real Estate Office. Ph : 80994 55556 [V- 807615]
■ X-Ray Technicians కావలెను ... 1 Lac పెట్టుబడి ... Office Side Job ... 1 Year ... 1 Lac ... 92931 23197 [V- 13129]
■ స్కూలులో 24 గంటలు ఉండిపోయే ... ఫోన్ : 99940 06006, 82979 13488 [V- 16029]
■ పల్లీ సేకరణ కంపెనీలో మీ ఊరిలో ... సంప్రదించండి : 98662 49856 [V- 807646]

CHANGE OF NAME
I, GORLLI RAJESHWARI DEVI (New Name) W/o. Gorrela Prakash Rao, Previously called GORRELA RAJASRI DEVI (Old Name) Residing at D.No. 44-7-1/350, Leprosy Colony, Vasudev Nagar, Thatuchtalapalem, Visakhapatnam - 530016, A.P. Now changed my Name from GORRELA RAJASRI DEVI (Old Name) to GORLLI RAJESHWARI DEVI (New Name). Henceforth I will be called from now onwards as GORLLI RAJESHWARI DEVI (New Name)

■ గన్ మెన్స్ కావలెను : ప్రముఖ బ్యాంకులో ఈ క్రింది బ్రాంచ్ ల యందు పనిచేయుటకు గన్ & లైసెన్స్ కలిగిన అభ్యర్థులు కావలెను, అడ్డరోడ్, చిన్నదొడ్డిగల్లు, చింతపల్లి, పాడేరు, అప్పర్ సీలేరు, నర్సీపట్నం. జీతం : 22,500/–, 26రో౹౹ (10AM - 6 PM), & PF సదుపాయం కలదు. ఫోన్ : 99599 25735, 99896 17278 [V- 16018]
■ ప్రముఖ కాలేజి నందు GNM కోర్సు నందు ఉచిత అడ్మిషన్స్ జరుగుతున్నవి. కాంటాక్ట్ నెంబర్స్ ✆ 8885999144, 8885999166 [G-779372]
■ ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. E/F, హౌస్ వైఫ్స్, Rtd., VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ఫోన్ : 95024 22174, 91332 37164 [V- 0313]
■ షాపింగ్ మాల్స్ గ్రాసరీ మార్ట్స్ అపార్ట్మెంట్స్ ... Cell: 6303003644. [SCA26014158]
■ నాన్(అయా) USAలో ... USA "VISA" ... 45-60 ... సంప్ర:(11am-9pm) 8019188715 [H-805655]
■ ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను ... 20K. Ph: 8977639662, 8977639663 [SCA26014156]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించ వలసిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బుల ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్రికెట్ గురించి తాజా సమాచారానికి, రచనలకు సాక్షి స్పోర్ట్స్

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్
... విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా — 4 లైన్లు రూ.525/– అదనపు లైను రూ.100/– + 5% జి.ఎస్.టి. అదనం
9010810003 | 70759 89701 | 90101 33346 | 70759 89701 | 90101 33346 | 97059 33394